శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పల్స్‌పోలియోను సమర్ధవంతంగా నిర్వహించాలి




**నెల్లూరు ఫిబ్రవరి 2, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 3వ తారీఖు శనివారం నిర్వహించనున్న పల్స్‌పోలియోని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య పేర్కొన్నాడు. శుక్ర వారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని సమావేశమందిరంలో పెంచలయ్య అధ్యక్షతన నెల్లూరు, కావలి, కందుకూరు డివిజన్లలోని ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులకు, ఆరోగ్య పర్యవేక్షకులకు వ్యాక్సిన్ ప్రివెన్‌టబుల్ డిసీజెస్ సర్వైవల్ వర్క్‌షాప్‌ను నిర్వహించాడు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ పల్స్‌పోలియ్ ఇమ్యూనైజేషన్‌లక కార్యక్రమాలకు సంబంధించి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆదేశించాడు. సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేకదృష్టి సారించి, నూరుశాతం లక్ష్యాలను సాధించాలని ఆయన ఆదేశించాడు. వ్యాధి నిరోధక టీకాలను అన్నిదశల్లో శీతలీకరణ ప్రక్రియలో భద్రపరుచుకుని, సకాలంలో వేసి నిర్ధిష్ట లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ వర్క్‌షాప్‌ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ మారణాంతక వ్యాధుల లక్షణాలవ్యాప్తి, వ్యాధి నిరోధక టీకాల ద్వారా వాటిని నివారించే విధానంలను వివరంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌ఏటిఓ డాక్టర్ షేక్ ఖాదర్‌వల్లీ, డాక్టర్ సెలినాకూమారి డాక్టర్ ఎస్ మోనికా, డాక్టర్ పిఎల్ దయాకర్, డాక్టర్ ఎం ప్రియంవద, డాక్టర్ బ్రిజిత, బి శ్రీనివాసరావు, కె సహన తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ కార్డుపై 25లక్షల కార్పొరేట్ వైద్యం ఉచితం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ 27 వ డివిజన్ సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు డివిజన్ ఇన్‌ఛార్జీ శ్రీఇరుకళల ఈశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు చేతుల మీదుగా లబ్ధి దారులకు ఆరోగ్యశ్రీ కార్డులు అం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యం పట్ల మన ప్రియతమ నేత జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న ప్రేమ వెల్లలేనిదని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ తీసుకువచ్చి ప్రజల గుండెల్లోనే నిలిచిపోతే ఆయన తనయుడు ఆరోగ్యశ్రీలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుపై గతంలో 5 లక్షల కార్పొరేట్ వైద్యం అందుతుంటే ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ కార్డుపై 25 లక్షల కార్పొరేట్ వైద్యం అందేలా చేశారన్నారు పేదవాడి ఆరోగ్యం పట్ల జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న శ్రద్ధ ఈ నాయకుడు తీసుకోలేదు అన్నారు. పేదలకు అండగా నిలుస్తున్న ఈ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు. రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రటరీ పద్మజ యాదవ్, జిల్లా మహిళా సెక్రటరీ రమాదేవి, వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఫాగింగ్ మెషిన్ల పనితీరు పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోదోమల నివారణకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా 5నూతన హ్యాండ్ హెల్డ్ ఫాగింగ్ మిషన్లను ఇంజనీరింగ్ విభాగం సిద్ధం చేసి శానిటేషన్ విభాగానికి అందించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రాంగణంలో మెషిన్ల పని తీరును కమిషనర్ వికాస్‌మర్మత్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. లార్వా దశలోని దోమలను నివారించేందుకు అన్ని డివిజనల్లట 54చేతి స్ప్రేయర్ల ద్వారా మెలాథిన్ మందును పిచికారి చేయిస్తున్నామని తెలిపారు. ఎదిగిన దోమల నివారణకై 2భారీ ఫాగింగ్ మిషన్ల ద్వారా ప్రాణాళికాబద్ధంగా అన్ని డివిజనుల్లో ఇప్పటివరకు ఫాగింగ్ చేయిస్తూ వస్తున్నామని కమిషనర్ వివరించారు. వాహనాలు ప్రవేశించలేని చిన్న వీధులు, సందుల లో, భవనాల్లో ఫాగింగ్ చేసేందుకు ప్రత్యేకంగా నూతన మిషన్లు ఉపయోగపడతాయని కమిషనర్ వెల్ల డించారు. 6లీటర్ల కెపాసిటీ కల పెట్రోల్ అధారిత హ్యాండ్ హెల్డ్ ఫాగింగ్ మిషన్ ద్వారా మెలాథిన్ మందును డీజల్‌తో కలిపి పొగ రూపంలో విడుదల అవుతుందని, గంట సేపటి వరకు ఫాగింగ్ ప్రక్రియ కొనసాగు తుం దని కమిషనర్ వివరించారు. చిన్నపాటి వాహనంపై ఫాగింగ్ మెషిన్‌తో పారిశుధ్య సిబ్బంది ప్రయాణిస్తూ అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ దోమల నివారణా చర్యలు చేపట్టనున్నామని కమిషనర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్‌కుమార్, డి.ఈ.ఈ సురేష్, ఏ.ఈ.చాణ క్య, ఫాజిల్, శానిటేషన్ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణన సర్వే త్వరగా పూర్తిచేయండి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్ర మంలో ప్రజలందరికీ అవగాహన కల్పించి, వివరాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కులగణన సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్ధేశించిన లక్ష్యాలను అందుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణలో కొన్ని సచివాలయాల పరిధిలో సెక్రటరీలు, వాలంటీర్లు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ వివరాలను సేకరిస్తున్నారని ప్రశంసించారు. రేపటిలోగా అన్ని డివిజనుల్లో కులగణన కార్యక్రమం పూర్తి చేసి లక్ష్యాలను అందుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిడిఆర్‌ఓ ప్రసాద్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తా



**నెల్లూరు రూల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** వైఎస్సార్‌సీపీ తనపై ఉంచిన నమ్మకంతో మరింత బాధ్యతగ పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నగర నూతన అధ్యక్షులుగా నియమించబడిన రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్స్ ఓనర్స్ అండ్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి స్పష్టం చేశారు. సీనియర్ నేతలు తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా నిరంతరం పార్టీ అభివృదినదకి పాటుపడతానన్నారు. తనకు నగర వైసీపీ అధ్యక్ష పదవి వచ్చేలా కృషి చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కారానయలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాల నుంచి తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నానని, నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకొని వైసీపీ సిటీ అధ్యక్షుడిగా తన పేరును ప్రతిపాదించి ఆమోదం పొందేలా కృషి చేశారని తెలిపారు. ఎంపీ ఆదాల అందించిన సహకారాన్ని ఎన్నటికి మరువలేనన్నారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, విజయ డెయిర చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలు సైతం తనకు పార్టీ పదవి వరించడంలో సహకరించారన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో నగర వైసీపీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్‌రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి కువ్వకొల్లు బాబ్జి యాదవ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అధికార ప్రతినిధి లంకా శివరామిరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్‌రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవి, క్లష్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా వైసీపీ యూత్ నాయకులు కొండేటి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట ఎంపీడీఓగా నాగరాజు బాధ్యతలు స్వీకరణ



ఇందుకూరుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త 2024 ఎన్నికల సందర్భంగా ఉద్యోగుల బదిలీలలో భాగంగా ఇందుకూరుపేటకు ఎంపీడీఓగా నియమితులైన వీఆర్ నాగరాజు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల పక్రియ ముగిసే వరకు ఈయన ఈ బాధ్యతలో కొనసాగనున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే వైసీపీ లక్ష్యం



**ముత్తుకూరు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త** అభివృద్ధి సంక్షేమమే వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధ న్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ విజ యకేతనం మోగిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ము ఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ముత్తుకూరు పంచాయతీకి సంబంధించి ఇప్పటికే 20.29కోట్ల రూపాయలు అభివృధి పనులు పూర్తిచేశామని మరో 13.68కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నా రు. ఇంతపెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతుంటే ప్రతిపక్షానికి మింగుడు పడటంలేదన్నారు. ప్రభు త్వం ఏర్పడి నప్పటి నుండి నేటివరకు సుదీర్ఘ కాలంగా సర్వేపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి, వాటిని పూర్తిస్థాయిలో అభివృద్ధిపరిచి ఇప్పుడు ప్రారంభోత్సవాలు చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. గతంలో గ్రామాల్లో సరైన పంచాయతీ భవనాలు కూడా ఉండేవి కాదని, ఆ పరిస్థితి నుండి 2వేల జనాభా కలిగిన ప్రాంతానికి ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేస్తూ, ప్రనజల అవ సరాలను తీర్చడం సులభతరమైయ్యే విధంగా గ్రామ సచివాలయాలను నిర్మించిన ఘనత జగన్మోహ న్‌రె డ్డికే దక్కిందన్నారు. నాన్‌ఫిషర్‌మ్యాన్ ప్యాకేజీ కింద అర్హత ఉండితెల్లరేషన్ కార్డు కలిగిన 16,231 మందికి అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గం డవరం సుగుణ, స్థానిక సర్పంచ్ లక్ష్మీ, కోఆప్షన్ సభ్యు లు జమీలు, జడ్పిటిసి బందెల వెంకటసుబ్బయ్య, పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, ఈదు రామ్మోహన్‌రెడ్డి, మునుకు రవికుమార్‌రెడ్డి, మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సాయుధ బలగాల వార్షిక సమీకరణ



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** సాయుధ బలగాల వార్షిక సమీకరణ కార్యక్రమం శుక్రవారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో ముగిసింది. బ్యాండ్ వాయిద్యాల మధ్య సాయుధ బలగాల కను విందైన కవాతును జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి వీక్షి స్తూ గౌరవవందనం స్వీకరించారు. పరేడ్ చాలా అద్భుతంగా ఉంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వృత్తిపరమైన వ్యక్తిగత క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పోలీసు శాఖ కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా పనితీరు ఉండాలని సూచించారు. ఇష్టపూర్వకంగా, సమయానుకూలంగా విధులు నిర్వహిస్తూ రాబోయే ఎన్నికలు, అన్ని వసూళ్ళను ఎదుర్కొనేలా సిద్దంగా ఉండాలని సిబ్బం దికి పిలుపునిచ్చారు. సాధారణ బందోబస్తు నుండి శాంతిభద్రతల పరిరక్షణ విధుల్లో ఏఆర్ విభాగం పాత్ర కీలకమన్నారు. విధులలో పొరపాట్లు జరుగు తుంటాయని నిరంతరం నైపుణ్యాన్ని మెరుగుపరు చుకోవాలని సూచించారు. ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం వలన ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. యూనిఫామ్ వేసుకున్న తొలిసారి ఉన్న ఉత్సాహం పదవీ విరమణ తదుపరి రోజు వరకు ఉండాలని ఆకాంక్షించారు. ఈ మొబలైజేషన్‌లో అలవడిన ఉన్నత స్థాయి శారీరక ప్రమాణాలు, మానసిక సమతుల్యత ఏడాది పాటు శారీరక ఫిట్ నెస్ స్థాయిని కొనసాగించాలని కోరారు. సిబ్బంది సంక్షే మానికి అధిక ప్రాధాన్యం అని, సమస్యలుంటే తన



దృష్టికి తీసుకురావాలని పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ 12 రోజుల పాటు జరిగిన వార్షిక సమీకరణలో యోగాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని పునశ్చరణ తరగతులు నిర్వ హించడం జరిగిందని, అత్యాధునిక ఆయుధాలను ఎలా హ్యాండిల్ చేయాలి, ఫైరింగ్, డ్రిల్, మార్చ్ ఫా స్ట్, మాబ్ కంట్రోల్, బీడీ టీమ్, వీవీఐపీ ఎస్కార్ట్స్, పీఎస్‌ఓ, బందోబస్తు ప్రవర్తనా నియమాలు, ఆదాయ పన్ను, ఆరోగ్య మొదలగు అన్ని అంశాలపై మంచి తర్ఫీదు పొందారని తెలిపారు. అనంతరం జిల్లా నుండి బదిలీపై వెళ్తున్న పోలీసు అధికారులను ఎస్పీ శాలువాతో సత్కరించి, మెమోంటోలను అందజేశారు.

# పరీక్షల నిర్వహణలో అవకతవకలను పాల్పడితే కఠిన చర్యలు

**-ప్రయోగపరీక్షల నిర్వహణకు పూర్తైన ఏర్పాట్లు**

**-జిల్లా వ్యాప్తంగా 81 పరీక్షాకేంద్రాల ఏర్పాటు**

**-ప్రాక్టికల్స్‌లో పాల్గొనన్ను 52076మంది విద్యార్థులు**

**-ఆర్ఐఓ డాక్టర్ ఏ.శ్రీనివాసులు వెల్లడి**

**నెల్లూరు, ఫిబ్రవరి2 ప్రభాతవార్త-విద్య** ఇంటర్ పరీ క్షల నిర్వహణలో పరీక్షాకే ంద్రాల్లో అవకతవకలను పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఏ.శ్రీని వాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలో నైతిక మరియు మానవ విలువలు పరీక్ష నిర్వహిస్తున్న కేంద్రాలను ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతు జిల్లాలో ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షల నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందన్నారు. ఒకేషనల్ విద్యార్థులకు ఈనెల 5నుండి సైన్స్ విద్యార్థులకు 11నుండి ఉద యం, మధ్యాహ్నం రెండు పూటలా ప్రయోగ పరీ క్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. మార్చి 1నుండి థియరీ పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. ప్రయోగ పరీక్షల నిర వ్హహణకునూతన జిల్లాలో 81 కేంద్రలను ఎంపిక చేయటం జరిగిందని సుమారు 52076మంది జనరల్, ఒకేషనల్ విద్యార్థులు ఇం దులో పాల్గొననున్నారన్నారు. పరీక్షల నిర్వహణలకు పకడ్బంధీ ఏర్పాటుచేశామని, డిఈసీ కమిటి, ప్లైయింగ్‌స్క్వాడ్, సిట్టంగ్‌స్క్వాడ్ అందరిని విని యోగించుకోనున్నామన్నారు. అలాగే అన్నీకేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమన్వయ కమిటి సమావేశాన్ని ఈ నెల 6న నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే ఈనెల 3న నిర్వహించాల్సి న పర్యావరణ విద్య పరీ క్షను ఈనెల 23కు వాయిదా వేయటం జరిగిందని, విద్యార్థులు దీనిని గమనించాలని కోరారు.



విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్పులు తెచ్చుకోవాలని, పబ్లిక్ పరీక్షలుకానీ, ప్రయోగ పరీక్షలు కానీ మ్యానేజ్ చేస్తామంటూ ఎవ్వ రైనా నగదు వసూల్లు చేస్తుంటే అటువంటి వారిని నమ్మవద్దని, వెంటనే తమకు ఫిర్యాదు చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఈసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జోన్నవాడలో పుష్పయాగం







**జోన్నవాడ(బుచ్చిరెడ్డిపాళెం), ఫిబ్రవరి2 ప్రభాతవార్త** పవిత్ర పుణ్య క్షేత్రమైన జోన్నవాడలో శ్రీ మల్లిఖార్జునస్వామి, కామాక్షీతాయి సన్నిదిలో అంగరంగ వైభవంగా పుష్పయాగం శుక్రవారం నిర్వహించారు. కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి దంపతులు, నల్లపురెడ్డి రజిత్ కుమార్ రెడ్డి దంపతులు, పల్లవీ గ్రానైట్స్ అధినేత కోడవలూరు సుబ్బారెడ్డి దంపతులు, జోన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు దంపతులు, స్వామి వారి సన్నిధిలో కూర్చోని పుష్పయాగాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మద్య భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ పుష్పయాగం కార్యక్రమం లో పాల్గొని తిలకించారు. పుష్పయాగం జరుగుతున్నంత సేపు పెద్ద ఎ త్తున బాణసంచా కాల్చారు. పుష్పయాగం అనంతరం స్వామి, అ మ్మ వార్ల ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు పుష్పయాగంలోని పుష్పా లను ప్రసాదంగా ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ వీరు పావర్జుల గిరికృష్ణ, డిసియంఎస్ చైర్మన్ వీరి చలపతి రావు, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక సంస్థ చైర్మన్ మెర్ల సుప్రజ, కోవూరు మార్కెటింగ్ చైర్మన్ పచ్చి పాల రాధాకృష్ణా రెడ్డి, దేవ స్థానం పాలకమండలి స భ్యులు గుమ్మా రఘురామ య్య, బట్టేపాటి విజయమ్మ, గుంటూరు కామేశ్వరమ్మ, కాగోల్లు పద్మ, సుప్రజ మ్మ, అములూరు విమల మ్మ, బుచ్చిటౌన్ సచివాయం కన్వినర్ మోర్ల మురళీ పలువురు కార్యక్రమంలో పాలో న్నారు. అలాగే బుచ్చి రెడ్డిపాళెం కౌన్సిలర్లు సైతం ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## బొల్లినేని సమక్షంలో టిడిపిలో కి చేరికలు



**వింజమూరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకటరామారావ్ వింజమూరులో చేపట్టిన ప్రజాదీవెన యాత్రలో ఆది చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ ఆదినారాయణ,సోంపల్లి సుధాకర్, వారి మిత్ర బృందం సీతారామపురం మాజీ జడ్పీటిసి సభ్యులు కలివెల జ్యోతి ఆధ్వర్యంలో బొల్లినేని వెంకటరామారావ్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో వినోద్, సురేష్, అఖిల్, సురేష్, మల్లిఖార్జున, నియోజకవర్గ పరిశీలకులు వికాస్‌హరికృష్ణ, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, గురజాల వెంకటరమణయ్య, యారం కృష్ణ, చల్లా వెంకటేశ్వర్లు, కొండపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతాచారి,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించిన తాజ్‌మస్రూర్



**అనంతసాగరం,ఫిబ్రవరి2,ప్రభాతవార్త :** అనంతసాగరం మండల అభివృద్ధి అధికారిగా తాజ్‌మస్రూర్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛంఅందించి స్వాగతం పలికారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒ తాజ్‌మస్రూర్ మట్లాడుతూ చిత్తూరు జిల్లా కుప్పం లో ఎంపిడిఒ పనిచేస్తున్న తాను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీపై వచ్చానని ఆయన తెలిపారు. మండల ప్రజలకు ఉత్తమమైన సేవలందిస్తానని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణా తరగతులు



**అనంతసాగరం,ఫిబ్రవరి2,ప్రభాతవార్త :** మండలంలోని అనంతసాగరం-1 సచివాలయ పరిధిలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ ్వర్యంలో శుక్రవారం రైతులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీమాధవి మాట్లాడుతూ వరికాంప్లెక్స్ ఎరువులు పైపాటుగా వాడడం వలన నేలలో మోతాదుకు మంచి భాస్వరం ఉండడం వలన మొక్కకు కావాల్సి న సూక్ష్మ పోషకాలు నేలలో ఉన్నప్పటికీ అందుబాటులోకి రావన్నారు. అన్ని రకాల పోషకాలు సమపాళ్ళలో వాడినప్పుడు మొక్కలు పెరుగుదుల బాగా ఉంటుందని తెగుళ్ళు పురుగులు తక్కువగా ఆశిస్తాయన్నారు. వ్యవసాయాధికారి ఎ.వాసు , డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి , మండల వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి లు మాట్లాడుతూ నాటే దశ నుంచి కోత దశ వరకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు , ముదురునారు నాటేటప్పుడు ఒక కుదురుకి ఎక్కువ సంఖ్యలో మొక్కలు పెట్టుకొని ఎక్కువ లోతులేకుండా నాటాలన్నారు.న నాటిన దశ నుంచి 45రోజులలోపు అన్ని రకాల ఎరువులు వేయడం పూర్తిచేయాలని, ఆతర్వాత వేయడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. జీవన ఎరువులను వాడడం వలన నేలలో వేసిన ఎరువులు మొక్కకు అందుబాటురూపంలోకి త్వరగా వస్తాయని పైరు మొత్తం మీద వేసే ఎరువులో 25శాతం తగ్గించి వాడుకునేలా చేస్తామన్నారు. వరిలో అగ్గితెగులు నివారణకు నత్రజని ఎరువులు అధికంగా వాడడం ఒక కారణమన్నారు. కావున నత్రజని ఎరువులను సమపాళ్ళలో వాడాలన్నారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయసలహా మండలి చైర్మెన్ రాపూరు బాలకొండారెడ్డి, గ్రామ వ్యవసాయ సలహామండలి చైర్మెన్‌బట్రెడ్డి కృష్ణారెడ్డి, షేక్ మైమున్నీసా, విహెచ్‌ఎ ఖాదర్‌రెడ్డి, రత్నారెడ్డి, నర్సా రెడ్డి, రఘురాంరెడ్డి, గ్రామరైతులు పాల్గొన్నారు.

## సుధాకరన్న మాట ఇంటింటికి సుగుణమ్మ బాటకు శ్రీకారం



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** సుధాకరన్న మాట ఇంటింటికి సుగుణమ్మ బాట అనే కార్యక్రమానికి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ శ్రీకారం చుట్టారు. కావలి పట్టణ 1వ వార్డులో శుక్రవారం సాయంత్రం ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మద్దూరుపాడులోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 1వ వార్డు ప్రజలతో కలిసి ఇంటింటికి వెళ్లారు.పసుపులేటి సుధాకర్ చేసిన సంక్షేమ కార్యక్రమాలను పొందుపర్చిన కరపత్రాలను ఆమె అందజేశారు. మహిళలు సుగుణమ్మకు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఒక్క గ్రామంలో సెంట్రల్ లైటింగ్,దేవాలయాల అభివృద్ధి, పాఠశాలల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.కరోనా సమయంలో ప్రజలకు అండగా వుంటూ ఎంతో సహాయ సహకారాలు అందజేశామన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలనుకుంటే రానున్న ఎన్నికలలో పసుపులేటి సుధాకర్‌ను ఆదరించి అండగా వుండి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి టీం సభ్యులు, 1వ వార్డు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త** నెల్లూరు నగరంలో రెండు సార్లు వైసీపీకి విజయకేతనం ఎగరవేసిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ నరసరావుపేట ఎంపీగా వైసీపీ ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి నెల్లూరు నగర అభ్యర్థి ఎవరు అంటూ ఉత్కంతటకు తెరలేపింది. అయితే ఎట్టకేలకు ఆ అవకాశం మైనార్టీలకు దక్కింది. రెండు సార్లు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ 43వ డివిజన్ అభ్యర్థిగా విజయం సాధించిన ప్రస్తుత డిప్యూడి మేయర్ మహ్మద్ ఖలీల్ అహ్మద్ నెల్లూరు నగర వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ప్రకటించడంతో నగరంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, ఆయన అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

# టిడిపీ కార్యకర్త కుటుంబానికి నారా భువనేశ్వరి పరమార్శ



**తాతిపల్లి(రాపూరు),ఫిబ్రవరి02ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, తెలుగదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను తట్టుకోలేక గుండె పోటుతోమరణించిన రాపూరు మండలంలోని శానాయపాళెం పంచాయితీ పరిదిలోని తాతిపల్లి గ్రామానికి చెందిన సన్నుబోయిన కృష్ణయ్య కుటుంబాన్ని నిజం గెలవాలి పేరిట నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ శుక్రవారంపరమార్శించారు.గ్రామంలోని పార్టీ కార్యకర్త నివాసానికి వెళ్లిన నారా భువనేశ్వరీ కృష్ణయ్య చిత్రపఠానికి పూలమాలవేసి నివాళుర్పించి,వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూఅండగా వుంటుందని తెలిపి, వారికి రూ.3 లక్షల రూపాయిల ఆర్థిక సహాయాన్ని ఆందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి శాసనసభ్యుడు ఆనం రామనారాయణ రెడ్డి,మాజీ కేంద్రమంత్రి పనబాకల లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,టిడిపి రాష్ట కార్యదర్శి డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్,రాపూరు మండల టిడిపి ఆధ్యక్షుడుదందోలు వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ నాయకులు కోండ్లపూడి రాఘువ రెడ్డి, నువ్వులశివరామకృష్ణ, పచ్చిగళ్ల రత్నం , రాపూరు,వెంకటగిరి మాజీ ఏయంసీ ఛైర్మన్‌లు మస్తాన్ నాయుడు, రాజేశ్వర రావు,బిసి నాయకుడు తుమ్మలపల్లి మధుసూధన్ రావు,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,ఆనం అభిమానులు పాల్గోన్నారు.

# నమ్ముకున్న వారికి టిడిపి అండగా వుంటుంది



**కలువాయి,ఫిబ్రవరి02ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న అభిమానులకు,కార్యకర్తలకు అన్ని విదాలుగా ఎప్పుడూ అండగా వుంటుందని ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్యక్షురాలు తెలుగుదేశం పార్టీ జాతియ ఆద్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుసతీమణీ నారా భువనేశ్వరీ తెలిపారు. నిజం గెలవాలి కార్యక్రమంలో బాగంగా శుక్రవారం నారా భువనేశ్వరీ కలువాయికివచ్చారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ సమయంలో తీవ్ర మనోవేదనకు గురై మృతి చెందిన కలువాయి వాసిబొలిగర్ల చెన్నయ్య కుటుంభ సభ్యులను భువనేశ్వరీ పరామార్శించారు. చెన్నయ్య చిత్రపఠానికి పూలమాలవేసినివాళుర్పించి,ఆయన కుటుంబ సభ్యునలు ఓదార్చారు. అనంతరం రూ.3 లక్షల చెక్కును చెన్నయ్య సతీమణిసుశీలమ్మకు ఆందజేశారు. మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా వుంటుందని దైర్యం చెపుతూ చెన్నయ్య లాంటి కార్యకర్తలను పోగోట్టుకోవడం పార్టీకి తీరని లోటని పేర్కోన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన నారా భువనేశ్వరిని చూసేందుకు టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,వెల్లువలా తరలివచ్చారు.ముఖ్యంగా మహిళలు భువనేశ్వరీ వచ్చే ప్రాంతంలో పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరిశాసనసభ్యుడు ఆనం రామనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ, వెంకటగిరి నియోజకవర్గనాయకులు రాష్ట పార్టీ ప్రధాన కార్యరద్శి డాక్టర్ బోలిగల మస్తాన్ యాదవ్,స్ధానిక నాయకులు పాల్గోన్నారు.

# ఈ మురికి కాలువలు నిర్మించరా సారూ!



**ఉలవపాడు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉలవపాడులోని అంబేద్కర్ నగర్ వడ్డెరపాలెంకి ఆనుకుని పురాతన మురికి కాలువ ఉంది.ఆ మురికి కాలువ పగిలిపోవడంతో ఆ నీరు అంతా వడ్డెరపాలెంలోని కచ్చా కాలవలో ఆ మురికినీరు పారుతున్నాయి.ఆ కాలువ నిండిపోవడంతో వడ్డెరపాలెంలోని వీధుల్లో మురికినీరు పారుతున్నాయి.దుర్వాసన కూడా వెదజల్లుతోంది.పంచాయతీ అధికారులు ఈ మురికి కాలువను పట్టింకోరా అలాగే నిండిన కాలవల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని వడ్డెరపాలెం కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.అలాగే కొత్తూరు,రిజర్వ్‌కాలనీ,కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో మురికి కాలువలలోని చెత్తాచెదారాలను తీయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.అలాగే పంచాయతీ కార్యాలయం కొత్తపేటలో దేవరపల్లి కృష్ణారెడ్డి విగ్రహం ఎదురుగా ఉన్న బజారు ఇరుకుగా ఉంటుంది.ఆ కాలనీ ప్రజలు గోడలు పగలగొట్టిన వ్యర్థపదార్థాలను పారీగోడ ఆనుకుని వేయడంతో బజారు సగం మూసుకుని పోయింది.అలాగే ఆ బజారు చెత్తాచెదారంతో నిండిపోయింది.ఇకనైనా పంచాయతీ అధికారులు పై సమస్యలపై స్పందించాలని పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

# ఫిబ్రవరి 26 అంబేద్కర్ వాదుల మహాసభ జయప్రదం చేయండి

**ఉలవపాడు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం నుండి ఫ్రిబవరి 26న చలో ఒంగోలుకి వేలాది మంది దళితు,బహుజన మేధావులు తరలిరావాలని శివాజీ కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన ఓటుని రాజ్యాధికార దిశగా వినియోగించుకుని బడుగు,బల హీన వర్గాలంతా రాజ్యాధికార దిశగా వినియో గిం చుకుని బడుగు,బలహీన వర్గాలంతా రాజ్యాధికార దిశగా ముందుకు వెళ్లాలని అగ్రకుల అధిపత్యాలను అణిచివేయాలని పేద,బడుగు,బలహీన వర్గాలకు అత్యున్నత స్ధానం కల్పించాలని విద్యవైద్యం పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించినప్పుడే అంబేద్కర్ ఆశయాలు కొనయాడతారని ఈ సందర్భంగా మాల మహానాడు నేతరాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజీ శుక్రవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు,ఎమ్మార్పీఎస్ నేతలు రావినూతల ఏసుబాబు,మొగిలిగుంట్ల వెంకయ్య నాయుడు,ఒంగోలు అశోక్‌రాజ్,రావినూతల చంటి, రావినూతల గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరించండి..ప్రాణరక్షణ పొందండి

**వెంకటాచలం,ఫిబ్రవరి01ప్రభాతవార్త :** ద్విచక్రవాహన దారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పోందాలని రవాణా శాఖ అధికారులకోరారు. శుక్రవారం జాతియ రహదారిపై గోలగమూడి రోడ్డు వద్ద ద్విచక్రవాహనాలపై హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని రవాణాశాఖ అధికారులు ఆపి వారికి హెల్మెట్ ధరించడంవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం నేరమన్నారు. ఇందుకు జరిమానా చెల్లించాల్సి వుంటుందని, అలాగే హెల్మెట్ దరించం ద్వారా ప్రమాద సమయంలో ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. మోటర్‌వెహికల్ తనిఖీఅధికారులు గోపి నాయక్, రాంబాబు, కార్తీక్ పవన్ కుమార్, సహాయక మోటర్ వాహనతనిఖీ అధికారులు పూర్ణచంద్రరావు,స్వప్నిల్‌రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి తదితరులున్నారు.



# క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో వింజమూరు జట్టు



వింజమూరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడు దాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రికెట్‌పోటీల్లో వింజమూ రు సచివాలయం - 2 జట్టు ఫైనల్‌కు ఎంపికైంది. నెల్లూరులో ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఆదివారం కోవూరు నియోజకవర్గం పల్లెపాడు జట్టుతో వింజ మూరు జట్టు తలపడుతుందని పిడి ఎన్.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సెమీఫైనల్ మ్యాచ్‌లో సర్వేపల్లి నియోజకవర్గ జట్టుపై వింజమూరు జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 10ఓవర్లలో 113 పరుగులు చేసింది. 114 పరుగులు లక్ష్యంగా ప్రారంభించిన సర్వేపల్లి జట్టు 99పరుగులకే ఓటమిపాలైంది. జిల్లా స్థాయి ఫైనల్‌కు చేరిన వింజమూరు జట్టును మండల వైసిపి కన్వీనర్ రేవనూరి శ్రీనివాసులురెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో ఎఒ సాయి మురళీకృష్ణ, పిడి తిరుపాలురెడ్డి, సచివాలయ సిబ్బంది ఎన్.సునీల్, గువ్వల ఉదయ్‌కిరణ్, ఎస్.కె.అబ్దుల్‌బాషా, సెక్రటరీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అశ్రిత పుట్టిన రోజుకు యాచకులకు దుప్పట్లు పంపిణీ



**కావలి రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మనుమరాలు, కావలి నియోజకవర్గ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మన్నవ తేజ్ బాబు కుమార్తె అమెరికాలో వుంటున్న మన్నవ అశ్రిత చౌదరి 10వ పుట్టిన రోజు వేడుకలు కావలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద వున్న శ్రీ లక్ష్మి ఫర్నిచర్స్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి మాజీ ఎయంసి చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని యాచకులకు, నిరుపేదలకు దుప్పట్లు, బిర్యానీ ప్యాకెట్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుత్తికొండ కిషోర్‌బాబు, కావలి 31వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, టిడిపి నాయకులు కావేటి చిన్నకోటయ్య, కుందుర్తి కిరణ్‌కుమార్(చిన్ని), మైనంపాటి జగదీష్, షేక్ ఖాదర్‌బాషా(ఇట్టు), టిడిపి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలోకెల్లా రక్తదానం గొప్పది



**కావలి రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** అన్ని దానాలలోకెల్లా రక్తదానం గొప్పదని ప్రాణదానంతో సమానమని సర్వాయపాళెం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు పాటూరు రమణ తెలిపారు. టివిఎస్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి రెడ్‌క్రాస్ సహకారంతో కావలి రూరల్ మండలం సర్వాయపాళెం హైస్కూలులో శుక్రవారం విద్యార్థులకు రక్తదానం, రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రెడ్‌క్రాస్ బృందాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టివిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సి.హెచ్.వెంకటేశ్వర్లు, పి.వి.కె.భాస్కర్, వై.సుధాకర్, యం.జమీర్‌లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బృందం కె.హరినారపరెడ్డి, డి.వి.పద్మావతి, శేషమ్మ, వెంకటేశ్వర్లు, అనిల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెహ్రూ భారతి వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరం కొత్తూరులోని నెహ్రూ భారతి వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా జడ్జి వాణి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ తల్లిదండ్రుల రక్షణ, పోషణ తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం హేయకరమైన చర్యగా పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఇలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులతో జడ్జి వాణి కొన్ని విషయాలపై మాట్లాడుతూ ఆశ్రమంలో అందుతున్న ఆహారం, వసతి తదితర అంశాలతో పాటు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లాల్ అహ్మద్, షాహిద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో మాదిరి మెప్మా సిబ్బందికి స్కేల్ ఇప్పించండి



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో మెప్మా సిబ్బందికి ఇస్తున్న పే స్కేల్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మెప్మా సిబ్బంది పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సిబ్బంది శుక్రవారం నెల్లూరు నగరంలోని ఆదాల క్యాంపు కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు, నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెప్మా సిబ్బంది 860 మంది వరకు పని చేస్తున్నారని వారు పేర్కొన్నారు వీరందరికి కూడా తెలంగాణ రాష్ట్రంలో అందజేస్తున్న పే స్కేల్‌ను వర్తింప చేయాలని కోరారు. ఈ విషయాన్ని తాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆదాల ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శిగుంట పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ షాకీర్, జిల్లా కోశాధికారి కాంతయ్య, జాయింట్ సెక్రటరీ సుధాకర్, కార్యవరనగ సభ్యులు జరీనా అంకయ్య, కామాక్షయ్య పాల్గొన్నారు.

## జీవన ఎరువుల ప్రదర్శన క్షేత్రం పరిశీలన



**కొడవలూరు ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, బసవాయపాలెం గ్రామం నందు శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం అధికారి శివనారాయణ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు పొలంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో జీవన ఎరువుల వినియోగంపై ప్రదర్శన క్షేత్రం కార్యక్రమాన్ని. అల్లూరు లింగారెడ్డి పొలంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ లక్ష్మీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ (డిఆర్‌సి) మారుతీదేవి, ఎఓ (డిఆర్‌సి) శైలజకుమారి, శాస్త్రవేత్త విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడిఎ శివనారాయణ మాట్లాడుతూ రైతు తన పొలంలో కేవలం జీవన ఎరువులైన అజోస్పైరిల్లమ్, ఫాస్ఫరస్ సాల్యుబులైజింగ్ బ్యాక్టీరియా (పిఎస్‌బి) పొటాషియం మొబి లైజింగ్ బ్యాక్టీరియా (కెఎమ్‌బి) లను మాత్రమే వినియోగించారు అని అన్నారు. అయితే ఎటువంటి రసాయన ఎరువులు ఉపయోగించలేదు అని తెలిపారు. ప్రస్తుతం వరి పంట ఆరోగ్యంగా ఉందనీ అధికారులు తగు సూచినలు చేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో విఎఎ విష్ణు ప్రియ, రైతు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ పనులు వేగవంతం కావాలి



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో జగనన్న కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో బి. రామాంజనేయులు తెలిపారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన గృహ నిర్మాణ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారికి కేటాయించిన గృహ నిర్మాణ ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. లబ్దిదారుల్లో అవగాహన పెంచి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా దృష్టి పెట్టాలన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లే కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుబ్బారావుతో నిర్మాణాల విషయమై ప్రత్యేకంగా సమీక్షించారు.

## పుస్తక పఠనంపై విద్యార్థులు దృష్టి సారించాలి



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు పుస్తక మిత్ర వారు అందించిన పుస్తకాలు చదవడం వలన మేదస్సు మరింత ద్విగునీకృతమవుతుందని సర్వశిక్ష ఎస్ఎస్ఏ అకడమిక్ మోనిటరింగ్ అధికారి జి. సుధీర్‌బాబు తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎన్ఆర్ఐ వాసవీ అసోసియేషన్ లైబ్రరీ ఇనిషియేటివ్ మరియు పుస్తక మిత్ర వారి సహకారంతో రూ. 50 వేలు విలువ చేసే కొత్త పుస్తకాలను పాఠశాల లైబ్రరీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక మిత్ర వారు అందించిన ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలన్నారు. కోదండరామయ్య లాంటి ఉపాధ్యాయుడు పనిచేసే పాఠశాలలో చదివే విద్యార్థులు ఎంతైనా అదృష్టవంతులన్నారు. ఉపాధ్యాయుడు జి. కోదండరామయ్య మాట్లాడుతూ విద్యార్థి మనో వికాసానికి పుస్తక పఠనం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇటువంటి 600 అద్భుతమైన పుస్తకాలను తమ పాఠశాలకు అందజేసిన ఎన్ఆర్ఐ వాసవీ అసోసియేషన్ మరియు పుస్తక మిత్ర వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ హరీష్, శ్రీనివాసులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## దానాలు చేయడంలో ఆత్మ సంతృప్తి ఉంది



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** అన్నదానం , వస్త్రదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడంలో ఎంతో ఆత్మసంతృప్తి ఉంటుందని ఇనమడుగు సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి పేర్కొన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని అఖండానంద ఆశ్రమంలో నిర్మలానంద స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పోబోలు కొండమ్మ 30వ వర్థంతి సందర్భంగా వారి కుమారుడు పోబోలు రామసుబ్బయ్య, కోడలు విజయమ్మ ఆధ్వర్యంలో నిరుపేదలకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న నిర్మలానంద స్వామి నిరుపేదలకు ప్రతి రోజూ అన్నదానం చేయడంతో పాటు వారికి మంచి విషయాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. అటువంటి వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఈ గ్రామస్తులు కూడా స్వామీజీ పట్ల ప్రత్యేకమైన అబిమానాన్ని కనపరుస్తూ సహాయ సహకారాలు అందించడం ఇతరులకు స్పూర్తిదాయకమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కృష్ణానంద స్వామీజీ, పురుషోత్తమ తీర్థ స్వామీజీ, తదితరులు పలు సూచనలు చేశారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు స్వామీజీని పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యానంద ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, ఉన్నారు.

## పశు అంబులెన్స్ సేవలపై రైతుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు ఏర్పాటు చేసిన 1962 పశు అంబులెన్స్ సేవలను రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేలా వారిలో అవగాహన పెంచాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో శుక్రవారం అంబులెన్స్ సేవలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పాడి రైతులు పశువులకు ఏమైనా అత్యవసరమైన వైద్య సేవలు కావాలంటే 1962కు కాల్ చేసీ ఈ సేవలు ఉచితంగా పొందవచ్చున్నారు. వీటితో పాటు ఈ అంబులెన్స్‌లో పాడి పశువులకు కావాల్సిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి సౌకర్యం ఉన్న ఈ సేవలను కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన పాడి రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ జేవీ చంద్రమోహన్, డాక్టర్ బి. ప్రీతి సాల్మన్, డాక్టర్ ఎస్‌కే షబానా, డాక్టర్ కె. శివతేజా రెడ్డి, డాక్టర్ జె. సురేష్, డాక్టర్ చంద్రమోహన్, వీఏఎస్ సజ్జాద్, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగురాలికి మూడు చక్రాల సైకిల్ వితరణ



కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త సక్షం సంస్థ ఆధ్వర్యంలో పి.వెంకట లక్ష్మి దివ్యాంగురాలుకు మూడు సైకిల్ వితరణ చేశారు. శుక్రవారం పాతవూరులోని కృష్ణమందిరం వద్ద జరిగిన కార్యక్రమంలో వైసిపి నేత, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్రయాదవ్ చేతుల మీదుగా ఆమెకు సైకిల్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సక్షం ప్రతినిధులు కె.మాధవరెడ్డి, నాగమణి, మంగళగిరి వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్‌పొనుగోటి అనూరాధ, వైసిపి నేత కలగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాల రాజా కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** త్వరలో రాష్ట్రంలో ఎన్నికలు రాబోతున్నాయనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కమీషన్ల కోసమే మలిదేవి కాజ్‌వే పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాల రాజాగా నిలిచిపోయారని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో శుక్రవారం ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ఐదేళ్ల కాలంలో మలిదేవి పనులను పూర్తి చేయలేదని, ఒక నెలలో కాజ్‌వే పనులు ఎలా అవుతాయని ప్రశ్నించారు. కాజ్‌వేకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని, అభివృద్ధి పనులు ఎవరు చేసినా స్వాగతిస్తామన్నారు. అయితే అభివృదినధ పేరుతో కోవూరు ఎమ్మెల్యే చేస్తున్న అవినీతిని మాత్రమే ఖచ్చితంగా ప్రశ్నిస్తామన్నారు. ఐదేళ్ల కాలంలో మలిదేవి ఆధునీకరణ పనులు పూర్తి కాలేదని అటువంటిది రెండు నెలల్లో కాజ్‌వే ఎలా పూర్తిచేస్తారో ప్రసన్న చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కట్టి ఎన్నికల్లో ఓట్లు అడుతామని వాగ్దానం చేసిన ప్రసన్న నేడు పూజ చేసి గ్రాఫిక్స్ చూపి మరోసారి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం జన్మభూమి రుణం కోసం నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. గతంలో మలిదేవి పనులకు కోవూరు ఎమ్మెల్యేకు కమీషన్ రాకపోవడంతో పనులు ఆగి పోయాయన్నారు. ఎక్కడ చూసినా ఇరిగేషన్ కాలువలు పూడిపోయి ఉన్నాయని, రైతులు ఆందోళన చెందుతున్నా కోవూరు ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లుగా కూడా లేదన్నారు. కోవూరు నియోజకవర్గం మొత్తం మాఫియా మయంగా మారిందన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న ప్రసన్న కుమార్‌రెడ్డి పైడేరు బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే .. తన తండ్రి శ్రీనివాసులురెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆ బ్రిడ్జి పనులు పూర్తిచేసి ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందారన్నారు. కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయాలన్నా.. లేఅవుట్లు వేయాలన్నా కాంట్రాక్టర్లు ఎమ్మెల్యేకు భయపడే పరిస్థితి ఏరనపడిందన్నారు. ఇప్పటికే కోవూరు ప్రజలకు ప్రసన్నకుమార్‌రెడ్డి గుట్టు తెలిసిపోయిందని, తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలు సీహెచ్ పెంచలయ్య, మసూద్, చిన్నయ్య, రమేష్ యాదవ్, వంశీ, నజీర్‌బాషా, నటకరాణి వెంకట్, ఆదినా రాయణ, కృష్ణచైతన్య, నాగరాజు, బాల రవి, యాకసిరి వెంకటరమణమ్మ, హరిబాబు, మస్తాన్ ఉన్నారు.

**పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం** తెలుగుదేశం పార్టీపై మమకారంతో ఇతర పార్టీ నుంచి తెలుగుదేశంలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి తెలిపారు. ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పడుగుపాడు ప్రాంతానికి చెందిన గంగవరపు రవిచంద్ర నాయుడు ఆధ్వర్యంలో పటాన్ నజీర్ , బి. శ్రీహరి, ఎన్. శ్రీకాంత్, జె. శివకృష్ణ, మరో 50 మంది దినేష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో వారందరికి మంచి స్థానం కల్పించడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## బడుగు వర్గాలకు ద్రోహం చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి




**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** బడుగు వర్గాలకు భూపంపిణీకి సహకరించకుండా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ద్రోహం చేస్తున్నాడని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు న్యాయవాది ఎస.మల్లి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా మొత్తం ఎన్నికల సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో భూపంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. అసైన్‌మెంట్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కావలి ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నిం చారు. మిగులు భూమి, గ్రామనత్తం భూమి, సాగుబడి చేసుకుంటున్న భూమికి సంబంధించి ఒక్కో మండలంలో 1500 ఎకరాలకు పైగా పంపిణీ జరుగుతుందన్నారు. కావలి నియోజకవర్గంలో భూపంపిణీని ఎమ్మెల్యే చేపట్టలేదన్నారు. 3 వేల ఎకరాలలో గ్రావెల్‌ను ఎత్తుకొని అమ్ముకోవడానికి రియల్టర్లను ఎమ్మెల్యే ప్రోత్సహిస్తున్నారన్నారు. రుద్రకోట గ్రామంలో 515 సర్వే నెంబరులో వెయ్యి ఎకరాలకు పైగా గ్రావెల్ తవ్వుకునేందుకు ఎమ్మెల్యే ప్రోత్సహించాడన్నారు. పాతవూరు కావలి పట్టణానికి మొత్తం రియల్ ఎస్టేట్ వారికి గ్రావెల్ అమ్ముకునేందుకు సహకరించారన్నారు. తిప్ప దగ్గర వంద ఎకరాల దాకా గ్రావెల్ తవ్వుకున్న వారికి అండగా వున్నారన్నారు. గిరిజన పాఠశాల స్థలంలో కూడా గ్రావెల్ తవ్వుకున్నారన్నారు. అలాగే ఆములూరు దగ్గర 300 ఎకరాలు, కెకెగుంట దగ్గర 200 ఎకరాలు, దామవరం విమానాశ్రయ భూములలో 50 ఎకరాలు, కడనూతల చెరువు పక్కన గ్రావెల్ తవ్వుకున్నారని తెలిపారు. 6 వేల మంది పేదల నోళ్లు కొట్టారన్నారు. ఇప్పటికైనా సమయం 20 రోజులు వున్నందున కావలి నియోజకవర్గంలో భూపంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తన అనుచరులైన గ్రావే మాఫియాకు సహకరించకుండా పేదల పట్ల కనికరం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యానాది సమాఖ్య అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, నారుబోయిన లక్ష్మినర్సు, చౌటూరు వెంకటరత్నం, పోట్లూరు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి బాధితునికి అండగా నిలిచిన కాకర్ల సురేష్



**ఉదయగిరి, ఫిబ్రవరి2, ప్రభాతవార్త** ఉదయగిరి మండలం వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎట్టిబోయిన రమణయ్య కరెంట్ షాక్‌తో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ వెంకటే స్పందించిన తక్షణ ఆర్థిక సహాయం కింద వారి కుటుంబానికి ట్రస్ట్ సభ్యులచేత ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ధైర్యం చెబుతూ ఏమి అధైర్యపడవద్దని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా తాను అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. ఉదయగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించే కాకర్ల సురేష్ గురించి కార్యకర్తలు మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి దగ్గర వివరించారు. బాధితులకు అండదండగా ఉంటూ ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రజలకు తన ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తున్న కాకర్ల సురేష్ పేరు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారిపోయింది.

## విద్యార్థులమీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న హెచ్ఎం నూర్‌జహాన్



**ఉదయగిరి, ఫిబ్రవరి2, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని వెంగల్‌రావు నగర్‌లో గల జడ్పిఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌కె నూర్‌జహాన్ విద్యార్థుల చదువులు పట్ల వినూత్నమైన పద్ధతి అవలంభిస్తూ విద్యార్థులు విద్యలో ముందుండే విధంగా తగు చర్యలు చేపడుతున్నారు. పాఠశాలలో విద్యను బోధించడమే కాకుండా సాయంత్రం వేళల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారు చదువుతున్న తీరును గమనిస్తూ వారి తల్లిదండ్రులకు తగు సూచనలు చేస్తున్నారు. ఆమెతోపాటు పాఠశాల సిబ్బందిని కూడా తీసుకుని వెళ్లి విద్యార్థుల చదివే ఆయా సబ్జెకులపై ఆయా ఉపాధ్యాయులచేత తర్ఫీదును ఇప్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ టీచర్ జ్యోతి శ్రీనివాసులు, వెంగల్‌రావు, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## దినేష్‌రెడ్డికి అవగాహన లేదు- గొల్లపల్లి



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** మండలంలోని ముదివర్తిపాలెం వద్ద ముదివర్తి టు ముదివర్తి పాలెం కాజ్ వే నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం కొవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్ డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్ మాటా డుతూ కొవూరు తెదేపా ఇన్‌ఛార్జీ పోలంరెడ్డి దినేష్‌కుమార్, ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు మాట్లాడుతున్నారని, అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. శంకుస్థాపనలు చేసిన ప్రతి పనిని పూర్తి చేశామని, అది గమణించాలని కోరారు. అలాగే మైపాడు చెరువు విషయంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ చెరవు ఇంచుమించు మూడు గ్రామాలకు చెందిందని శిలాఫలకం ఇంచుమించుగా చెరువు పక్కనే వేశారని అది కూడా అవగాహన లేకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు చదవడం విచిత్రంగా ఉందని అన్నారు. అలాగే ఈ రోజు కాజ్ వే శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించి వైఎస్సార్‌పార్టీకి ఓట్లు అడుగుతామని గుర్తు చేశారు. అలాగే ఈనెల 10వ తేదీన ఆరో మహిళల నుండి మైపాడు వరకు రోడ్డు విస్తరణ కార్యక్రమం సుమారు రూ.40కోట్లతో ప్రారంభించనున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీర్ చలపతి, గుణపాటి సురేష్‌రెడ్డి, నల్లపరెడ్డి రజిత రెడ్డి, కొండలపూడి శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ ఎస్సీ, అధికారులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## డ్రోన్ల వినియోగంపై విద్యార్థులు దృష్టి సారించాలి





**కోవూరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** సమాజంలో వస్తున్న నూతన సాంకేతిక పద్దతులపై ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్ల పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో శుక్రవారం టెక్కీబాట్ సాంకేతిక సహకారంతో 8,9 విద్యార్థినులకు డ్రోన్ల సాంకేతికతపై అవగాహన సదస్సు నిర్వహించడమే కాకుండా వాటిని తయారు చేసి వినియోగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక రంగంలో ఆర్టిఫిషియల్ టెక్నాలజీ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి నూతన ప్రయోగాలు వచ్చాయని, వీటిపై కూడా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రస్తుతం డ్రోన్ల వినియోగం అన్ని రంగాల్లో విస్త రించిందన్నారు. ఇటీవల ప్రభుత్వం సర్వే విషయంలో కూడా డ్రోన్ల షహకారం తీసుకోవడం , వీటితో పాటు వ్యవసాయ శాఖలో డ్రోన్ల ద్వారా క్రిమి సంహారక మందులు వెదజల్లడం, విత్తనాలను వేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా మానవాళికి ఉపయోగపడేలా ఈ డ్రోన్ల తయారీ ఉం డాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టెక్కీబాట్ శిక్షకులు ఐ. వేణు కుమార్, టి. కార్తీక్‌లు విద్యార్థులకు డ్రోన్ల తయారీ, వాటిని ఏ విధంగా ఉపయోగించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. సైన్స్ ఉపాధ్యాయులు కె. భారతి, డి. శైలజ, ఈ . రాజేశ్వరి, టి. జాన్సీరాణి, ఉన్నారు.

## రుణాల రికవరీపై దృష్టి పెట్టాలి



**కోవూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పొదుపు గ్రూపుల్లో రుణాల రికవరీ నూ రుశాతం ఉండేలా వీవోఏలు, పొదుపు గ్రూపు అధ్యక్షులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం కోవూరు మండలంలోని అనినచ పొదుపు గ్రూపుల అధ్యక్షులు వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏలు పొదుపు గ్రూపులు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడమే కాకుండా రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉంటేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా తిరిగి చెల్లించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. లోకోస్ యాప్ డేటాను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉన్నతి రుణాలను అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాము, సౌరి, వసంత, పద్మ, తదితరులు ఉన్నారు.

## భువనేశ్వరిని మార్యదపూర్వకంగా కలిసిన పనబాక దంపతులు



**నెల్లూరు ఫిబ్రవరి 2, ప్రభాతవార్త–వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం తెలవాలి కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరానికి విచ్చేసిన సందర్భంగా కస్తూరిదేవి గార్డెన్స్‌లో ఆమె ను, నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి దంపతులు శుక్రవారం మర్యా దపూర్వకంగా ఆమెను కలిసి ఆమెకు పూల మాలవేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కూడా భువనేశ్వరిని ముత్యాలదండతో సన్మానించాడు.

## వెంకయ్యనాయుడును కలిసిన బిజెపి నేత భరత్



**కావలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ముప్పవరపు నివాసానికి వెళ్లి భరత్‌కుమార్ యాదవ్ కృష్ణుడు బొమ్మను అందజేసి సత్కరించారు. పద్మవిభూషణ్ అవార్డు రావడం పట్ల అభినందించారు. భరత్‌కుమార్‌తో ముప్పవరపు ముచ్చటించారు. వెంకయ్యనాయుడుని కలవడం ఎంతో ఆనందంగా వుందని భరత్ తెలిపారు.

## మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన వైసిపి నాయకులు



**ఆత్మకూరు ,ఫిబ్రవరి2,ప్రభాత వార్త :** ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్య తలు స్వీకరించిన షేక్ ఫజు లు ల్లాను మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్ధార్, కౌన్సిలర్‌లు , నా యకులు శుక్రవారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్క రించారు. మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్‌లు గందళ్ళవేణు, పట్టణ బూత్‌కమిటీ మేనేజర్ సయ్యద్ జమీర్‌బాషా, నాయకులు కొప్పోలు చిన్నపరెడ్డి, ఎండి ముజీబుల్లా లు పాల్గొన్నారు.

## కామాక్షితాయి మల్లికార్జునస్వామి దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు



**కావలి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరి ధిలోని బుడమగుంట క్రాస రోడ్డు వద్ద నిర్మాణంలో వున్న కా మాక్షి తాయి మల్లికార్జునస్వామి దేవాలయాన్ని దేవాదాయ శాఖకు చెందిన స్థపతి సురేంద్ర, ఎఇ మురళీమోహన్‌లు శుక్రవారం పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేంకు ఆలయ నిర్మాణ ప్రాంతానికి కొలతలు తీసుకున్నారు. మిగిలిన నిర్మాణ అంచనాలను నమోదు చేసుకున్నారు. ఈ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ద్రోణాదుల వెంకట కృష్ణారెడ్డి, లక్ష్మి సంపూర్ణమ్మలతో ఆలయ నిర్మాణ పనులపై ఈ అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఆలయ నిర్మాణం కోసం దేవాదాయ శాఖ మంత్రి సత్యనారా య ణ,ఎం డోమెంట్ కమిషనర్ జవహర్‌లను కలవడం జరిగిందన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరామ న్నారు. దీంతో ఉన్నతాధికారుల సూచనలతో స్థపతి, ఎఇలు వచ్చి ప్రతిపాదనలు సిద్ధం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారిని శాలువాలతో సత్కరించారు.

## ఎంపీ స్థానం తనకు కేటాయించాలని కోరిన చంచల్‌బాబు యాదవ్



**ఉదయగిరి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని చంచల్‌బాబుయాదవ్ గెస్ట్‌హౌస్‌లో జయహో బీసీ ఘర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంచల్‌బాబు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,యువనేత జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ ఆదేశాల మేరకు జయహో బీసీ ఘర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,రాష్ట్రంలో జనాభా ప్రాతిపధికన అత్యధిక ఓటుశాతం బీసీలకే ఉందని,బీసీలు ఎవరికి మద్దతు తెలిపితే వారే రాజకీయాల్లో మనుగడ సాగిస్తారని తెలిపారు.ఆయన తన తండ్రి గురించి మాట్లాడుతూ పొన్నెబోయిన చెంచురామయ్య ఉదయగిరి నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధిని తీసుకుని రాగలిగారో ఆయన తనయుడిగా ప్రజలు తనమీద దయచూపితే తాను కూడా కచ్చితంగా ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ఎన్నో సంవత్సరాల నుండి నిజాయితీగల కార్యకర్తగా పనిచేస్తున్నానని ఆయన తెలిపారు.నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన తాను ఏనాడు పదవి ఆశించి పార్టీకోసం పనిచేయలేదని,నేడు ఉన్న రాజకీయ పరిస్థితులను బట్టి పార్టీకి బలమైన సామాజిక వర్గానికి చెందిన క్యాడర్ ఉన్న వ్యక్తి కావాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన చేస్తున్నట్లు తనకు పక్కా సమాచారం ఉందని ఆయన తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన ఏకైక నియకుని అధిష్టానం ఆలోచించి ఎంపీ టికెట్టు సూచించాలని ఆయన కోరారు.నారా లోకేష్‌కి తనపై పూర్తి నమ్మకంతో ఉన్నారని నన్ను ఆశీర్వదించి వారి దీవెనలతో నన్ను కచ్చితంగా పార్లమెంటుకు పంపిస్తారని ఆ నమ్మకం తనకు ఉందని తెలిపారు.అలాకానిపక్షంలో నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగానైనా అవకాశం ఇవ్వాలని ఆయన మనస్సులోని మాటను బయటపెట్టా రు.తన తండ్రి హయాంలో నుండి రాజకీయాల్లో ఉంటూ ఉదయగిరి నియోజకవర్గం నుండి పూర్తి అవగా హన కలిగి ఉన్నానని,బీసీ సామాజిక వర్గానికి చెందిన తనను ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు మెండుగా ఆశీర్వదిస్తారని అందుకు తగ్గ క్యాడర్ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.జనవరి 28న రా కదలిరా పార్టీ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని హెలీపాడ్ దగ్గర ప్రత్యేకంగా కలుసుకుని రాజకీయ విషయాలు మాట్లాడినట్లు ఆయన తెలిపారు.తన మనస్సులోని మాట ఆయనకు వివరించానని,అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఏది ఏమైనా ఉదయగిరి నియోజకవర్గ రాజకీయాలు ఎప్పుడు ప్రత్యేకమైనవని మరోసారి నిరూపించుకుంటున్నాయని రాజకీయ విశ్లేషకులు విశ్లేషించుకుం టున్నారు.టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్,మైనార్టీ నాయకులు రియాజ్, సందానీ,ఆర్యవైశ్య నాయకులు వెంకటేశ్వర్లు,శివకృష్ణయాదవ్,అంబటి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డికి సిబ్బంది ఘనసన్మానం



**ఉదయగిరి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త** మండలకైంద్రమైన ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డిని విఆర్‌వోల బృందం ఘనంగా సన్మానించింది.రాష్ట్రంలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ సిఫార్స్‌ల మేరకు తహశీల్దార్ల సాధారణ బదిలీలలో భాగంగా సానా శ్రీనివాసులురెడ్డిని వేరే జిల్లాకు మార్చడం జరిగింది.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను,కార్యక్రమాలను అద్భుతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి భూరీసర్వే కానీ,ఎలక్షన్ కమీషన్‌కు సంబంధించిన ఓటర్ల కార్యక్రమం గానీ,కార్యాలయానికి వచ్చే పేద రైతుల పట్ల ఎంతో ప్రేమాభిమానాలు కలిగి వారి సమస్యలను తీర్చడంలో ఎలాంటి ఒత్తిడికి లొంగకుండా నిబద్ధతతో పనిచేస్తున్న తహశీల్దార్ బదిలీ అవ్వడం కాస్త బాధ కలిగించే విషయమని మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి తెలిపారు.ఉదయగిరి మండల ప్రాంతంలో ఏ మండలానికి చెందిన తహశీల్దార్ చేయని అద్భుతమైన పనితీరును కనబరిచారని,అందుకు జనవరి 26వ తేదీ జిల్లా కలెక్టర్ నుండి అవార్డు పొందడం నిదర్శనమని తెలిపారు.తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి లాంటి అధికారి సిబ్బందితో సమన్వయంతో పనులు చేయిస్తూ,పని విషయంలో వారికి తగిన సూచనలు,సలహాలు అందిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించే విధంగా తమ వీఆర్‌వోల బృందానికి సహాయ సహకారాలు అందించిన ఇలాంటి అధికారిని మేము ఎప్పుడూ చూడలేదని వీఆర్‌వో వెంకట్ తదితరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్‌వోలు వెంకటేశ్వర్లు,మ స్తాన్, వెంకట్,దయానా,సౌమ్య,అనూష,ఉపతహశీల్దార్ ఫజీహా,సీనియర్ అసిస్టెంట్ సందానీ,కంప్యూటర్ ఆపరేటర్ నరసింహులు,వైసీపీ నాయకులు బాలిబోయిన శ్రీనివాస్‌యాదవ్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరీకి రోడ్డుపై పూలతో విన్నూత్న స్వాగతం



పెనుబర్తి(రాపూరు),ఫిబ్రవరి02ప్రభాతవార్త రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ ఆధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణీ నారా భువనేశ్వరీకి రాపూరు మండలంలోని పెనుబర్తి గ్రామం వద్ద జాతీయ రహదారి 565పై తెలుగుదేశం పార్టీ మండల మైనారిటీనాయకుడు ఎస్.డి.ఖాజామోహిద్దీన్ శుక్రవారం పూలతో విన్నూత్న రీతిలో స్వాగతం పలికాడు.నిజం గెలవాలియాత్రలో బాగంగా భువనేశ్వరీ చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మరణించిన వారిని కలువాయి మండలంలో పరమార్శించి రాపూరుకు వస్తున్న సందర్భంగా దారిలో పెనుబర్తి గ్రామం వద్ద పూలతో రహదారిపైనిజం గెలవాలి, జై చంద్రబాబు,జై భువనేశ్వరీ, జై లోకేష్ అంటూ నినాదాలను వ్రాసి రహదారిపై భువనేశ్వరీకాన్వయ్‌ను అపారు. తెలుగుదేశం పార్టీ అధినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్లఖాజామోహిద్దీన్ చూపిన అభిమానానికి భువనేశ్వరీ పోంగిపోయారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన పార్టీనాయకులు,కార్యకర్తలతో పోటోలు దిగి. అభిమానం చాటిన ఖాజామోహిద్దీన్‌ను అభినందించారు. ఆమె వెంట పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు వున్నారు.

## కోనలో స్వర్ణ గరుడవాహనంపై శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి 2ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి శుక్రవారం స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా కోనలో స్వర్ణ గరుడోత్సవం నిర్వహించారు. ఇందులో బాగంగాతెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకరాము,ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేకఅభిషేకం నిర్వహించారు. ఉదయం స్వామి వారి యాగ శాలలో నృసింహ హోమం నిర్వహించారు. అనంతరంస్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారినిపలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించి స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడ వాహనంపైవుంచి కోనలోని మాఢవీధులలో వైభవంగా స్వర్ణ గరుడోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలోపాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ ఇఒ కె.జనార్ధన్ రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి,శశి స్వామి, మధు స్వామి, నాగరాజు స్వామి తదితరులున్నారు.

## వృత్తిలో సేవా ధృక్పదంతో పనిచేయండి



**రాపూరు,ఫిబ్రవరి2ప్రభాతవార్త** వృత్తిలో సేవా ధృక్పదంతో పనిచేయాలని నూతనంగా అంగన్‌వాడీ సహాయకులుగా నియామకైన వారికితిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోకవర్గం వైసిపిసమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి సూచించారు.రాపూరు ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని కలువాయి మండలంలోనిచవటపల్లి,రాపూరు మండలంలోని సిద్దవరం 2, రాపూరు బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రాలలో సహాయకురాల్లుగాఎంపికైన ముగ్గురికి శుక్రవారం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నియామక పత్రాలను ఆందజేశారు. సేవా ధృక్పదంతో పాటుభాధ్యతగా పనిచేయాలని వారికినేదురుమల్లిసూచించారు.ఐసిడిఎస్ సిడిపిఒ సునంధ,సూపర్‌వైజర్‌లు శారదాదేవి,పద్మ తదితరులున్నారు.

## తహశీల్దార్ రామ్మోహన్‌రావుకు ఘన సన్మానం



**దుత్తలూరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త** దుత్తలూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామ్మోహన్‌రావును సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఎన్నికల బదిలీలలో భాగంగా దుత్తలూరు నుండి పల్నాడు జిల్లాకి బదిలీ అయిన సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది,ప్రజలు శాలువా,పూలమాలలో ఘనంగా సత్కరించారు.తహశీల్దార్‌గా ఆయన చేసిన సేవలను సిబ్బంది కొనియాడారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ తాను పనిచేస్తున్న సమయంలో తనకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అరాచక ప్రభుత్వాన్ని తరిమితరిమి కొట్టండి



**వింజమూరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త** : రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి తరిమి ఓట్లతో కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఉదయగిరి తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకటరామారావ్ పేర్కొన్నారు.శుక్రవారం వింజమూరులోని బిసి కాలనీ, జిబికెఆర్ ఎస్టీకాలనీలో ప్రజాదీవెన యాత్ర కొనసాగించారు. ఈసందర్భంగా వారుప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశంపార్టీ మానిఫెస్టోను అందించి టిడిపి అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా బొల్లినేని విలేకర్లతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తమను ఆశీర్వదించి తెలుగుదేశంపార్టీని గెలిపిస్తే నియోజకవర్గంలో ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు. ప్రజా దీవెన యాత్రలో ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు చూస్తుంటే 2024 ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశంపార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్ళలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల పక్షాన పోరాటం చేసి అధైర్యపడకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. పార్టీకోసం కృషి చేసిన ఏ ఒక్కరూ అధైర్యపడకుండా ముందుకు సాగాలన్నారు. మహిళలకు పూర్తి భద్రత టిడిపి హయాంలోనేన న్నారు. ఎన్నికల గడువు రెండు నెలలు మాత్రమే ఉన్నందున ప్రతి కార్యకర్త తెలుగుదేశంపార్టీ విజయం కొరకు కృషి చేయాలన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో పొందుపరచిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు పరుస్తామని భరోసా కల్పించారు. అదే విధంగా వింజమూరుపట్టణంలో సమ్మర్ స్టోరేజ్‌తోపాటు ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, సీతారామపురం మాజీ జడ్పీటిసి సభ్యులు కలివెల జ్యోతి, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు గురజాల వెంకటరమణయ్య, నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, మంచాల శ్రీనివాసులునాయుడు, యారం కృష్ణయ్య, రామ్మోహన్‌రావ్, గురజాల వాసు, చల్లా శ్రీనివాసులుయాదవ్, దుద్దుగుంట శ్రీను, చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, వెంకటేశ్వర్లు, బాషా, మాల్యాద్రి, నూతలపాటి జయలక్ష్మి, ఆరికొండ శ్రీనివాసులు, జనసేన మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ, వెలుగోటి సురేష్, టిడిపి, జనసేన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థి దశలో కీలకం



కోవూరు, ఫిబ్రవరి2,(ప్రభాతవార్త) పదవతరగతి అనేది విద్యార్థి దశలో కీలకమని ఈనేపద్యంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాదించే దిశగముందుకు సాగాలని జిల్లా బి.సి సంక్షేమ సాది కారిత అదికారి వై వెంకటయ్య తెలిపారు. కోవూరులోని బి.సి బాలికల వసతిగృహ సముదాయాన్ని శుక్రవారం రాత్రి ఆయన ఆకస్మికంగ తనిఖీచే శారు. ఈసందర్బంగ ఆయన పదవతరగతి విద్యార్ధులతో మాట్లాడుతు ప్రతి విద్యార్ధి తల్లి,దండ్రుల ఆశయాలకు అనుగుణంగ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాదించే దిశగ ముందుకు సాగాలని పేర్కొన్నారు.ముఖ్యంగ సాదిద్దా 100అనే లక్ష్యన్ని ఎంచుకొని ఫలితాలు రావాలన్నారు.జిల్లాలో ముత్తం 53 వసతిగృహాల్లో 631మంది విద్యార్దులు పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్నారన్నారు.అందులో ఎ గ్రేడులో 219, బి గ్రేడులో 232,సి గ్రేడు లో189మంది విద్యార్దులు వున్నారన్నారు.అందులో ప్రధానంగ సి గ్రేడులో వున్న వారిని ఎ గ్రేడులోకి వచ్చేల సంబందిత వసతిగృహ సంక్షేమాదికారులు,ట్యూటర్లు,ఎ.బి.సి డబ్బ్యాలు ప్రత్యేక చొరవ తీసుకో వాలన్నారురానున్న నలబై రోజులు మాత్రమే పరీక్షలకు వున్నాయని ఈదశలో పదవ తరగతి విద్యార్దులు ఎటువంటి సెలవులు పెట్టకుండ కచ్చితంగ చదవాలన్నారు.ఈసందర్బంగ ఆయన ప్రభు త్వం పంపిణీచేసిన విద్యాదీపికలపై ప్రత్యేకంగచర్చించారు సంక్షేమాదికారి నాగబూషణమ్మ విద్యార్దులు వున్నారు.